

# శాపం

సూర్యోదయమైంది.

లంకంత మేడలో మీద గదిలో హరి ఇటూ, అటూ తీవ్రంగా ఆలోచిస్తూ పచార్లు చేస్తున్నాడు. అతని మనసులో జీవితం చివరి అంచున నిలబడి అర్థిస్తున్న జగదానందంగారి మాటలు ప్రతిధ్వనిస్తున్నాయి.

"హరీ! చురుకైన వాడివని, దిక్కు లేని వాడివని, బంధువుల స్వార్థానికి బలి కాబోతున్నావని మా రైతు నీ గురించి చెప్పినప్పుడు నిన్ను పల్లెటూరి నుండి తీసుకు వచ్చాను. నిన్ను చదివించాను. నా

కంపెనీలో నీకు ఉద్యోగం ఇప్పించాను. కానీ ఇవన్నీ నా స్వార్థం కోసం చేయలేదు. నా మాట నమ్ము. . ." దుఃఖ తెర ముందుకు వస్తుంటే ఆయాస పడ్డారు జగదానందంగారు. అర్ధరాత్రి పిలిచి, తలుపులు గడియ పెట్టమని చెప్పినప్పుడు ఆయన ఏం చెప్పదలుచు కున్నదీ హరికి అర్థం కాలేదు.

"మీరు ఆయాస పడకండి. విషయ మేమిటో నెమ్మదిగా చెబుదురు కాని. . ." అంటూ కాప్స్యూలు ఇచ్చి, గ్లూకోజ్ నీరు తాగించాడు హరి.

"కాదు, బాబూ. గాలిలో దీపంలా రెపరెప లాడే నా ప్రాణం నన్ను ఎక్కువ సేపు అంటి పెట్టుకునే ట్టు లేదు. దీపం ఉండగానే నీకు అన్నీ చూపించాలి, బాబూ. చేయి దాటి పోయిన తరవాత మిగిలింది చీకటే. . . ." కన్నీళ్ళు పెట్టుకున్నారు పేరొందిన క్రిమినల్ లాయర్ జగదానందంగారు. ఈ మాటలు అంటున్నప్పుడు ఆయన కళ్ళ ముందు ఆయన నిరంతర కృషికి, పట్టుదలకు, కార్యదీక్షకు భౌతిక రూపాల్లాంటి రెండు ఫ్యాక్టరీలు కదలాడాయి.

"సరే, చెప్పండి" అంటూ ఆయనకు దగ్గరగా కుర్చీ లాక్కున్నాడు.

"హరీ, నే నింకా చాలా కాలం బతుకుతా ననుకున్నాను. బాధ్యతలు నిర్వర్తించకుండానే మృత్యు దేవత పిలుపు ఇంత త్వరలో వస్తుందని నేను ఊహించలేకపోయాను. . ."

"చెప్పండి, బాబుగారూ. మీ బాధ్యతలు ఎటువంటి వైనా సరే, నేను నిర్వహిస్తాను. మీ ఋణం తీర్చు కుంటాను" అన్నాడు హరి.

వాళ్ళిద్దరి మధ్య కాసేపు నిశ్శబ్దం రాజ్యం చేసింది.

"నీకు తెలుసు—నేను ఒక్కగా నొక్క నా కూతుర్ని, తల్లి లేని పిల్లను ఎంత గారాబంగా పెంచానో! కానీ దేవుడు దానికి నేరం లేని శిక్ష విధించాడు—జీవితాంతం మూగదానిలా. . ." జగదానందంగారి కళ్ళలో అశ్రుధార. చలించి పోయాడు హరి. క్రిమినల్ లాయర్‌గా కోర్టులో వాదనా పటిమతో జడ్జీలను కూడా ఆశ్చర్య చకితుల్ని చేసిన జగదానందంగారు... ఎందరో నిర్దోషుల్ని మృత్యుముఖం నుండి తప్పించిన జగదానందంగారు ఇప్పుడు మృత్యువు కౌగిట్లో—జీవిత చరమాంకంలో ఆరాటపడి పోతున్నారు.

"రాధ గురించి మీ రేమీ ఆరాట పడకండి. ఆలోచించి మనసు పాడు చేసుకోకండి. విశ్రాంతి తీసుకోండి. అన్నీ నేను చూసుకుంటాను" అని శాశ్వతంగా కళ్ళు మూసుకునే ముందు పలికాడు. కనురెప్పల మాటునే అశ్రువుల్ని ఆయనకు తెలియకుండా తుడుచుకున్నాడు హరి.

'ఎక్కడో పల్లెటూళ్ళో గొడ్లు కాచేవాణ్ణి, బంధువుల దయా దాక్షిణ్యాల మీద బతికే నన్ను చేరదీసి చదివించి ఇంతవాణ్ణి చేసిన జగదానందం గారి ఋణం తీర్చుకోవాలి...' ఆలోచనల వలయం నుండి ఈ నిశ్చయానికి వచ్చాడు హరి. నాటినుండి ఆ నిర్ణయం అమలు పరిచాడు. ఎదురుగా రాధ—ట్రేలో కాఫీ కప్పుతో. ఇన్ని సంవత్సరాలుగా రాధ ఎదుట పడుతున్నా, అతని కేమీ అనిపించలేదు. పంజరపు బొమ్మలా ఉండే



గొప్పెమ్మ

చిత్రం—జి. నారాయణస్వామి (ఎస్.ఎస్.)

రాధ కళ్ళల్లోకి చూశాడు ప్రేమగా. రాధ మూగ మనసు మరింత మూగపోయింది సిగ్గుతో.

"నేను రాధను పెళ్ళాడతాను, బాబు గారూ!" అని హరి చెప్పినప్పుడు జగదానందం గారు సంతృప్తి పొందుతారని ఆశించాడు హరి. కాని పెళ్ళయిన నెల రోజులకే జీవితం నిండు నిమ్మళంగా దాటుకో లేదు. రాధను పెళ్ళి చేసుకున్న తరవాత సర్వాధికారి అయ్యాడు రాధ జీవితానికి, ఆమె పేరున్న యావ దాస్తికి.

* * *

"మన కుర్రాళ్ళకి క్రొత్తగా ఉద్యోగం వచ్చిన సందర్భంలో టీ పార్టీ, షో, పిక్చర్ ప్రోగ్రాం, తరవాత మూన్‌లైట్‌లో డిన్నర్...మీరు తప్పకుండా రావాలి, సార్..." అని వసంత చక్రాల్లాంటి కళ్ళు తిప్పుకుని గడగడా అనేసింది. స్టెనోగా జాయినయి నాలుగు రోజులైనా, ఎంతో పరిచయం ఉన్నదానిలా, అభిమానంగా అడుగుతుంటే కాదనలేక పోయాడు హరి. ఆమెను బ్రాంచి ఆఫీసు నుండి బదిలీ చేశారు ఆ ఫ్యాక్టరీకి.

సినిమాలో తన ప్రక్క కుర్చీలో కంపెనీ స్టాఫ్ కూర్చోవాలని తలపెట్టినా వసంతే ధైర్యంగా వచ్చి కూర్చుంది. కొద్దిరు లైట్ల వెలుగులో, స్లీవ్ లెస్ బ్లవుజులో, బంగారు రంగులో, ఎర్రని బొట్టుతో ఉన్న వసంతను చూస్తే ముసలివా తెలుసుకోలేరు అనుకోరు. ఆ సౌందర్యం నిండు

గుంటి పుండరీకాక్షయ్య,
వేమకోటి
సీతారామశాస్త్రి

నుండి దృష్టి మరల్చలేరు. పచ్చిరకం సెక్సుతో నిర్మిస్తీ పోయి తీసిన తెలుగు సినిమా. ప్రేక్షకుల వ్యామోహాన్ని సొమ్ము చేసుకుంటానికి నిర్మాత సంధించిన మన్మథబాణంలా ఉంది సినిమా. సిని మాను అడుగడుగునా కామెంట్ చేస్తూ, తీయని కంఠంతో జోకు లేస్తూ నవ్వేస్తున్న వసంత హరి హృదయపు పొరలు కదిలించింది. రాధతో పెళ్ళయి మూడు సంవత్సరాలయినా, అప్పుడప్పుడు కలిసి సినిమాలకు వెళ్తున్నా ప్రాణం ఉన్న విగ్రహంలా ప్రక్కన కూర్చుని సినిమా చూసే రాధతో ఎలాంటి థ్రిల్ పొందలేదు హరి. గలగలా పారే సెలయేరులా మాట్లాడేస్తున్న వసంత, జడ పదా ర్థంలా ప్రక్కనే కూర్చునే రాధ... ఇప్పుడు తెలిసి వచ్చింది హరికి జీవితంలో తను కోల్పోయిన దేమిటో!

వసంతను కార్లో డ్రాప్ చేసి, ఇంటికి చేరుకునే సరికి డ్రాయింగు రూములో కూర్చుని ఎదురు చూస్తున్న రాధ కనిపించింది.

"ఏం ఇంతాలస్యమైంది. పదండి, భోజనానికి" అని సౌంజ్ఞ చేస్తున్న రాధను సూటిగా చూడలేక పోయాడు.

"కంపెనీలో పార్టీ అయింది. నే భోజనం చేశాను. నువ్వు తిను" అని బెడ్‌రూమ్‌లోకి వెళ్ళిపోయాడు. అతని మస్తిష్కమంతా వసంతే నిండి పోయింది. హంసతూలికాతల్పంలా ఉన్న, డబుల్ బెడ్ మీద నిద్ర పట్టలేదు. రాధ గాఢ పరిష్వంగంలో ఉన్న హరికి వసంతే జ్ఞాపకం వచ్చేది. ఆ అనుభూతిలోనే రాధను దగ్గరకు తీసుకునేవాడు. భర్త భౌతికంగా దగ్గర ఉన్నప్పటికీ అతని మనస్సు దూరమై పోతున్నాడని గ్రహించింది రాధ కొన్నాళ్ళకి.

ఆరోజు హరి ప్రక్కన వసంత కూర్చుని తీయని కంఠంతో భావగీతం పాడుతుంటే హరి పరవశించి పోతున్న సమయంలో ఫోన్ మోగింది.

"హలో! ఎవరూ మాట్లాడేది?" హరి.

అవతల నుంచి జవాబు రాలేదు. మరోసారి అడిగాడు. కానీ జవాబు రాలేదు.

"రాంగ్ నంబర్ అయి ఉంటుంది డార్లింగ్" అంది వసంత.

ఫోన్ పెట్టేయబోయే లోతలో అవతల మాటలు వినిపించాయి.

"నాను, బాబు, ఎంకన్నని. అమ్మగారు ఫోన్ చేసినారు. కళామందిరంలో పాట కచేరీ ప్రోగ్రాం ఉందట. రెండు టిక్కెట్లు తీసుకు రమ్మన్నారు" అన్నాడు వినయంగా.

"అలాగే..." చిరాగ్గా ఫోన్ పెట్టేశాడు. రాధ వసంత మాటలు విందన్న సంగతి హరికి తెలియదు.

"ఎలా డార్లింగ్, మనం ఆ ప్రోగ్రాంకు వెళ్ద మనుకున్నాంగా?" ఇబ్బందిగా ముఖం పెట్టింది చిన్న వసంత.

"ఆ మూగదాన్ని వెళ్ళి ప్రోగ్రాం ఎంజాయ్ చేసిరమ్మ్ని. టిక్కెట్లు దొరకలేదని చెప్తాలే" అన్నాడు వసంతను దగ్గరగా తీసుకుంటూ.


"కాని ఆమె మీ భార్య" అంది ఒత్తి పలుకుతూ.

"కాదని నేను అనటం లేదు. భార్యగా గౌరవించ గలను. నన్నింత వాడిని చేసి ఆదరించిన కుటుం

నాకి ఏం చేయమన్నా చేస్తాను... చేశాను...కానీ... కానీ... నేనూ మనిషినే..." అనేశాడు ఆవేశంగా.

"ఆమె మిమ్మల్ని ప్రేమించటం లేదా?"

"ప్రేమిస్తున్నది, ఆరాధిస్తున్నది. కాదనను. కాని సంఘం కోసం, సభ్యత కోసం మనుగడ సాగిస్తున్న ఈ జీవితం పూర్తిగా యాంత్రికం. నా భార్య అందరి లాగే నాతో మాట్లాడాలని, పాటలు పాడాలని, నన్ను కవ్వించాలని... ఇలా ఎన్నెన్నో కోర్కెలు మొగ్గ తొడగకనే రాలిపోయాయి. నీ రాకతో నా హృదయాంత



వాత్సల్యం

చిత్రం—శ్రీ. గోపాలరావు (పొన్నెకల్లు)

రాళాలలో నిద్రాణమై ఉన్న కోర్కెల పూలు విడిగాయి. నీ పాట, నీ మాట నన్నలరించాయి. నా జీవన వీణకు కొత్త రాగాలు శ్రుతి చేశాయి." ఆవేదనతో, ఆవేశంతో ఆ మాట లంటుంటే వసంతకు అతని మాటలలో నిజాయితీ కన్పిస్తోంది. ఆరాధన కన్పిస్తోంది. తను ఇంత దగ్గరగా ఉన్నా ఏనాడూ అసభ్యంగా ప్రవర్తించలేదు. యజమాని అన్న గర్వం, అహంకారం కన్పించలేదు.

"డియర్ వసంతా! ఎంతో ఆలోచించి నే నీ నిర్ణయానికి వచ్చాను. నిన్ను నేను పెళ్ళి చేసుకుంటాను." ఆమె చేతిని మృదువుగా నొక్కాడు.

వసంత ఆశ్చర్యపోలేదు. తనది మధ్య తరగతి కుటుంబం. ఇంతకన్నా అందగాడిని, ఆర్థిక పుష్టి ఉన్న వాడిని ఈ జన్మలో తనకు తన తండ్రి తీసుకు రావటం అసంభవం. హరితో తనకు గల సాన్నిహిత్యంలో ఏనాడైనా ఇటువంటి పరిస్థితి వస్తుందని ఆమె వూహించక పోలేదు. ఎడారిలో దాహంతో అలమటిస్తున్న బాటసారి కనిపించా డామెకు ఆ క్షణంలో.

"మరి అక్కగారితో ఈ విషయం చెప్పి మీరు అనుమతి తీసుకోవాలి" అంది అతని చేతిని మృదువుగా విడిపించుకుంటూ.

"తప్పకుండా చెబుతాను. కానీ ఇప్పుడు కాదు. రాధ మనసు సున్నితమైంది. సమయం, సందర్భం చూచి అన్ని విషయాలు చెబుతాను. అంతవరకు మనకు రెండో కాపురం తప్పదు. రెండు రోజుల్లో నిరాడంబరంగా, రహస్యంగా పెళ్ళి ఏర్పాట్లు జరుగుతాయి" అంటూ వసంతను దగ్గరగా తీసుకున్నాడు.

* * *

సాయం సంధ్యను మింగి చీకటి స్వైర విహారం చేస్తోంది. ఓడిపోయిన మంచితనాన్ని చూచి పరిహాసం చేసే చెడులా చీకటి వికటాట్టహాసం చేసే సమయంలో . . .

హరి విశాలమైన హాల్లో ఒంటరిగా కూర్చున్నాడు. అతని మనస్సులో చీకటి, దుఃఖం పడుగు పేకల్లా అల్లుకున్నాయి. అప్పటికి రాధను చితి మంటల కప్పగించి రెండు గంటలు కాలేదు. కంపెనీ స్టాఫంతా హరిని ఇంటిదగ్గర దిగబెట్టి వెళ్ళిపోయారు. హరి మళ్ళీ ఉత్తరం తీశాడు. చదవటం ప్రారంభించాడు.

శ్రీ హరి గారికి,

ఇలా సంబోధిస్తున్నందుకు ఆశ్చర్య పడకండి. ఎంతో రహస్యంగా మీ స్వార్థం కోసం మీరు రెండోసారి పెళ్ళికొడుకయారో ఆనాడే భర్తగా నా హృదయంలో స్థానం కోల్పోయారు. ఏ స్త్రీ అయినా భర్త కఠిన హృదయుడై హింసిస్తున్నా సహిస్తుందేమో గాని, తను జీవించి ఉండగా మరో స్త్రీతో అక్రమ సంబంధం పెట్టుకుని కులకటం చూస్తూ సహించటం మరణంకంటే తక్కువేం కాదు.

నా భర్త ప్రేమను, అనురాగాన్ని కోరుకున్న నేను భార్యగా అలా కోరటంలో అనౌచిత్యం లేదనుకుంటాను. మూగతనమే నా దురదృష్టంగా జీవితంలో విధి కార్పణ్య దృష్టికి గురియైన నేను అనురాగమయుడైన భర్త స్వాదువచనాలతో నన్ను ఆరాధిస్తాడని, అభిమానిస్తాడని ఆశించాను. అతని ఆశ్రయంలో జీవనం ధన్యమవుతుందని భావించాను కాని జరిగిందేమిటి?...

ఈ మానసిక సంక్షోభం నేను భరించలేను. ఎడారి జీవితంలో మోడులు చిగురిస్తాయా? బ్రతికి ఈ చిత్రవధ భరించే శక్తి నాకు లేదు. నేను పరాజితను కాకూడదు. అందుకనె ఎవ్వరి పిలుపుకూ అందనంత దూరంగా వెళ్ళిపోతున్నాను.

ఇకనైనా మీరు జీవితంలో వసంతాలు పండించుకోండి. మీ దంపతులకు శుభాకాంక్షలు అందజేస్తూ...

మీకూ ఏమీ కాని...

—రాధ.

ప్రేమతో, ఆర్ద్రతతో, ఆప్యాయతతో రాధ రాసిన ఉత్తరం అతని గుండె కలిచివేసింది.

"కాఫీ తీసుకోండి. పొద్దున్నుంచి ఏమీ తీసుకోలేదు" అంది వసంత కాఫీ ఇస్తూ. పిచ్చిగా వసంతను చూశాడు హరి.

"మనం పొరపాటు పని చేశాం. మనం ముందుగా చెప్పి ఉంటే చనిపోయి ఉండేది కాదేమో! నిజంగా ఆమె దేవతండీ" అంది గాద్గదికంగా.

"నీకు తెలీదు, వసంతా! ఆమెది చాలా సున్నితమైన మనసు, చాలా నిదానంగా చెప్పాలన్న ఆలోచనే తప్ప నాకు వేరే ఏమీ భావం లేదు. మోసం చేయాలన్న ఉద్దేశ్యం లేదు. కాని ఇంత పని చేస్తుందని ఏనాడూ అనుకోలేదు..." అంటూ వసంత ఒళ్ళో తలపెట్టి వలవల ఏడ్చేశాడు హరి.

* * *

కాలం ఒక వసంతాన్ని తనలో కలుపుకుంది. ఆ రోజా సూర్యోదయమైంది.

మేడ మీద గదిలో గాభరాగా అటూ ఇటూ పచార్లు చేస్తున్నాడు హరి. అతని జీవనంలో మరో కాంతిరేఖ తళుక్కుమని మెరవటానికి సిద్ధంగా ఉంది.

భార్య వసంత నొప్పులు పడుతోంది. గదిలో నుండి బాధతో కేకలు వినిపిస్తున్నాయి. లేడీ డాక్టర్, నర్సులు ఎంతమంది లోపల ఉన్నా, హరి మనసు మనసులో లేదు. తనూ గదిలో వసంత పక్కన ఉండాలన్న వాంఛ విపరీతంగా అతన్ని బాధిస్తోంది.

కాసేపటికి ఆ కేకలు ఆగిపోయాయి. హరి స్థాణువైపోయాడు. గది దగ్గరకు వెళ్ళాడు. తలుపు దగ్గర చెవి పెట్టాడు. కానీ ఏమీ వినిపించ లేదు.

మరో అయిదు నిముషాల తరవాత తలుపులు తెరుచుకున్నాయి.

"కంగ్రాచ్యులేషన్స్, హరిగారూ! మీకు ఆడపిల్ల పుట్టింది. పిల్ల బంగారు బొమ్మ అనుకోండి. ఇంటకి లక్ష్మీదేవి" అంది లేడీ డాక్టర్ నళిని.

"థాంక్యూ వెరీ మచ్, డాక్టర్" అన్నాడు హరి సంతోషంతో.

గబగబా వసంత దగ్గరకు వెళ్ళాడు. తల్లి పక్కలో బంగారం పోతపోసిన బొమ్మలా ఉంది. తన కూతురు. అప్పుడే భారంగా విడివడుతున్న కళ్ళతో వసంత హరిని చూచింది. ఆమె నేత్రాలు మనసులోని ఆనందాన్ని చెబుతున్నాయి. వసంత పెదాలు కదులుతున్నాయి. కాని జీవుని వేదనలా పాతాళ కుహరంలో గట్టిగా వేసే కేకల్లా మాటలు వినిపించటం లేదేమి?... ఏమీ తోచక పిచ్చివాడిలా గబగబా లేడీ డాక్టర్ దగ్గరకు పరుగెత్తాడు హరి.

"సారీ, హరి గారూ! మీకు చెప్పటం మరచాను. షి లాస్ట్ హర్ వాయిస్..." ఈ మాటలు చెబుతూ లేడీ డాక్టర్ కారు డోరు తీసి కారులో కూర్చుంది.

హరికి కాళ్ళ క్రింద భూమి పగిలి పోతున్నట్లుగా ఉంది. 'నో...నో... అలా జరగడానికి వీల్లేదు. నా వసంత మూగది కాకూడదు...' బిగ్గరగా అరిచి ప్రతిధ్వనించే టట్లుగా అందామనుకున్న మాటలు గుండె గొంతుకలో కొట్లాడాయి.

గదిలో అడుగు పెట్టిన హరికి గోడ మీద ఎదురుగా పూలమాల వేసిన రాధ ఫోటో చిరునవ్వులు చిందిస్తూ కన్పించింది. భగవంతుని న్యాయస్థానంలో న్యాయపీఠంపై అధివసించిన న్యాయాధికారిలా కన్పించింది. రాధ. కానీ ఆ తీర్పు తిరుగులేని శాపంగా తన గుండెల్లో ఘోష పెడుతూనే ఉంది హరికి. ★